చంద్రయాన్ ఘన విజయం

------ చరిత్ర తిరగరాసిన ఇస్రో ------

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రుని చెంతకు చేరడం కోసం చంద్రునిపై కూడా భారత జాతీయ జండా ను నిలిపి ప్రపంచదేశాలకు దీటుగా నిలవడం కోసం సర్వం సిద్ధం చేసింది, చంద్రయాన్ - 3 ప్రయోగం తో సరికొత్త అధ్యనానికి శ్రీకారం చుట్టింది. తిరుపతి జిల్లా లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల 35 నిమిషాలకు ఇస్రో ఎల్‌విఎం 3 /ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్ - 3 ప్రయోగాన్ని చేపట్టింది. ప్రయోగం విజయవంతమై అగ్రదేశాల సరసన భారత జాతీయ పతాకం రెపరెపలాడింది. ఇప్పటికే ప్రయోగ విజయం కోసం ఇస్రో చైర్మన్ సోమనాథ్ నేతృత్వంలో శాస్త్రవేత్తలు శ్రమించారు,

ఫ్రెష్ బస్సును ప్రారంభించిన కేంద్ర మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి : బెంగుళూరు-తిరుపతి మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెష్ ఈవి బస్ ఫ్లీట్ను కేంద్ర రోడ్డు రవాణా - హైవేస్ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ జెండా ఊపి ప్రారంభిం చారు. స్థానిక తాజ్ హొటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు రాక కాలుష్యం తగ్గడానికి దారి తీస్తుంది. అలాగే డీజిల్,ముడి చమురు దిగుమతిపై ఆధారపడటాన్ని కూడా తగ్గించగలుగుతుందన్నారు.పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించడం, కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగు. కస్టమర్ అనుభవం, భద్రత, ఆవిష్కర ణలపై ఫ్రెష్ బస్ దృష్టి ప్రశంసనీయం అన్నారు. అనంతరం ఫ్రెష్ బస్ వ్యవస్థాపకుడు సుధాకర్‌రెడ్డి చిర్రా మాట్లాడుతూ దేశాభివృద్ధికి స్వచ్ఛమైన ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడంలో నిబద్ధతతో కృషి చేస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్రెష్ బస్సు హరిత భారతదేశం దిశగా ముంద డుగు వేస్తుంది. మా ఎలక్ట్రిక్ బస్సులు అత్యాధునిక సాంకే తికతను కలిగి ఉంటాయి, ఇవి ప్రయాణీకుల సౌకర్యాన్ని పెంచడమే కాకుండా కఠినమైన నాణ్యతా ప్రమాణాలను కూడా కలిగి ఉంటాయి. టెయిల్‌పైప్ ఉద్గారాలను తొలగించడం ద్వారా, ఈ బస్సులు వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు పౌరుల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడానికి గణనీయంగా దోహదపడతాయి.ఒక్క ఫ్రెష్ బస్సు 90,000 లీటర్ల డీజిల్ ఒక సంవత్సరం వ్యవధిలో ఆదా చేస్తుందన్నారు.దాదాపు 200టన్నుల సిఓ 2 ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇది పర్యావరణంపై దాదాపు 10,000 చెట్ల ప్రభావానికి సమానం అని అన్నారు.ఢిల్లీ,హైదరాబాద్, చెన్నై ,ముంబై,అహ్మదాబాద్, గోవా, పూణే మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతున్న రూట్‌లతో సహా భారతదేశంలోని టాప్ 100 రూట్‌లను లక్ష్యంగా చేసుకుని ఫ్రెష్ బస్ తదుపరి దశలో తన సేవలను విస్తరించాలని యోచిస్తోందని తెలిపారు. తిరుపతి కాణిపాకం మధ్య మరో ఎలక్ట్రికల్ బస్సుని కూడా మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ కమిషనర్ ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తుడా కార్యదర్శి లక్ష్మి, పలు విభాగాల అధికారులు,రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీ హీరో సాయిధరమ్ తేజ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం సినీ కథానాయకుడు సాయిధరమ్ తేజ దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మం డలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో యాంకర్ శ్రీముఖి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శుక్రవారం యాంకర్ శ్రీముఖి కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు లోకేష్ యాదవ్ వీరికి స్వాగతం పలికారు. శ్రీముఖి రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుని దర్శించుకున్న శైలజచరణ్‌రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయకుని సన్నిధిలో వర సిద్ధి వినాయకాయ స్వామిని దర్శించుకున్న మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్ పర్సన్ మరియు చంద్రగిరి నియోజకవర్గ పరశీలకురాలు శైలజ చరణ్ రెడ్డి.ఆలయ అధికారులు స్వాగతం పలికి,, స్వామివారి దర్శన అనంతరం, ఆశీర్వచన మండపాలకు చేరుకున్న శైలజా రెడ్డి కి వేదపండితులు ఆశీర్వాదాల తో తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, శంకర్ సింగ్ రాజ్ పురోహిత్, రంక మరియు మరియు బాలు తదితరులు పాల్గొన్నారు.

దగ్గుపాటి పురంధేశ్వరికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి శుక్రవారం ఆపార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రసాదాలు అందజేశారు. దగ్గుపాటి పురంధేశ్వరి విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను శ్రీకాళ హస్తీశ్వర స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి... స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా పురంధేశ్వరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ ఎమ్మెల్యేకి లేని ఆంక్షలు జనసేనకి ఎందుకు?

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వైసీపీ ఎమ్మెల్యేకు లేని ఆంక్షలు జనసేన నేతలకు ఎందుకని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆపార్టీ జాతీయ మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు వారు శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలియజేయడానికి సిద్ధమైతే గృహ నిర్బంధం చేశారన్నారు. అదేవిధంగా జిల్లాకార్యదర్శి కొట్టే సాయిపై చెయ్యి చేసుకుని అమానుషంగా పోలీస్ స్టేషన్ కి తరలించారన్నారు. తమ పార్టీ నేత పై చెయ్యి చేసుకుని అమానుషంగా ప్రవర్తించిన శ్రీకాళహస్తి 1 పట్టణ సీఐ అంజూయాదవ్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండు చేశారు. లేని పక్షంలో మానవ హక్కుల కమిషనకు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపరంగా పోరాడతామన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలియజేసే హక్కు ప్రతిపక్ష పార్టీగా తమకు హక్కు ఉందన్నారు. దిష్టి బొమ్మ దగ్ధం చెయ్యడం నిరసనలో భాగమని మద్రాస్ హై కోర్ట్ ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి ప్రోద్భలంతో నాలుగేళ్లుగా జనసేన పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలకు శ్రీకాళహస్తి పట్టణం మొత్తం దిగ్బంధం చేసి 3 రోజులు పట్టణ ప్రజలను, గుడికి వచ్చే భక్తులను ఇబ్బందులు పెట్టినపుడు నిబంధనలు పోలీసులకు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. అపుడు ఆక్ట్ 30 ఏమైందని ప్రశ్నించారు. పోలీసులు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం పని చెయ్యాలని కానీ... వైసీపీ తొత్తులుగా వ్యవహరించవద్దని హితవు పలికారు. కొట్టే సాయికి పార్టీ అధిష్టానం పూర్తి అండ ఉంటుందన్నారు. పవన్ కళ్యాణ్ ఈ విషయమై శ్రీకాళహస్తికి వచ్చి మద్దతు తెలిపి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి వినుత కోటా, జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, కృష్ణయ్య, ఆనంద్, ముక్కు సత్యవంతుడు, జనసైనికులు మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్దుని ఆదాయం రూ.1,19,30,545 రూపాయలు



విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 14 రోజులుగాను 1,19,30 ,545 రూపాయలు, బంగారం 85 గ్రాములు, వెండి ఒక కిలోల 950 గ్రాములు, ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 2,648, ఆస్ట్రేలియా డాలర్స్ 60, కెనడా డాలర్స్ 85, సింగపూర్ డాలర్స్ 10, యూఏఈ 75, ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హేమమాలిని, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు రవి, రంగస్వామి, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చెంగాలమ్మను దర్శించుకున్న మంత్రి అప్పలరాజు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మ వారిని శుక్రవారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వర్యులు సీదిరి అప్పలరాజు మరియు డి ఐ జి, ఏసీబీ, పీహెచ్డీ రామక్రిష్ణ గార్లు కుటుంభ సమేతముగా శ్రీ అమ్మవారిని దర్శించుకొన్నారు. వారిని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం వేదపండితులచే ఆశీర్వచనము చేయుట జరిగినది. ఈ కార్యక్రమములో శాసన సభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య , ఎం.పి.పి.అల్లూరు అనిల్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, మన్నెముద్దు పద్మజ, కర్లపూడి సురేష్ బాబు, శ్రీమతి బండి సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

బూత్ కమిటీ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కుట్టీ

విశాలాంధ్ర - పలమనేరు : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోరుకు అందరూ సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్.బి.సి. కుట్టీ సూచించారు. పలమనేరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం పలమనేరు టౌన్ బూత్ కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బూత్ కమిటీ సభ్యులకు ఓటర్ లిస్ట్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. హౌస్ మ్యాపింగ్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలన్నారు.ఎన్నికల సమయం ఆసన్నమవుతున్నందున బూత్ కమిటీ సభ్యులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. నిత్యం ఓటర్ లిస్ట్ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని పనిచేయని వారి విషయంలో మొహమాటలకు పోయేది ఉండదని వెంటనే వారిని తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన కొత్త ఆదేశాల మేరకు జరిగే కార్యక్రమానికి బూత్ కమిటీ సభ్యులు తప్పక హాజరుకావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు,చాంద్ భాష,గిరిబాబు, ఖాజాపీర్, నాగరాజు, మదన్, శ్రీధర్, సోమశేఖర్,కోటి,కిషోర్, లోకేష్ చిన్ని, హరి,తదితరులు పాల్గొన్నారు.

16న మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ

విశాలాంధ్ర - పలమనేరు : ఈనెల 16వ తేదీ ఆదివారం మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాదం నాయుడు తెలిపారు .కళామందిరంలో దానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్ వద్ద గల సర్వోత్తమ భవనంలో జరిగే కార్యక్రమానికి భాషాభిమానులు పుస్తక ప్రియులు సాహితీవేత్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శిపుష్ప,ఎల్లంపల్లినరేంద్ర, శివ శంకర్ రెడ్డి, చరణ్, గురుమూర్తి, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - పలమనేరు : మండల పరిధిలోని పెంగర కుంట, కూర్మాయి రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది పనితీరుపై మండల వ్యవసాయ అధికారి తో చర్చించి రైతులకు ఎల్లప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండేలాగాసూచించారు. అలాగే రైతు తిమ్మారెడ్డి సాగుచేసిన రాగి (తిరుమల) పంటను రైతుల సమక్షంలో సందర్శించారు. పీఎం కిసాన్ రైతు భరోసా అరకు రైతులు ఈ కేవైసీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏవో సంధ్య,వ్యవసాయ విస్తరణ అధికారి కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వంశి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో జగనన్న సురక్షా కార్యక్రమం: ఎంపీపీ

విశాలాంధ్ర - రామకుప్పం : ప్రజలకు అందుబాటులో జగనన్న సురక్షా కార్యక్రమని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుబ్రహ్మణ్యం సూచించారు శుక్రవారం మండల పరిధిలోని కెంచనబళ్ళ పంచాయతీ లో జగనన్న సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపిటిసి చలపతి, మరియు సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ఉంటే ఆదరించండి

విశాలాంధ్ర - రొంపిచెర్ల: గ్రామాలలో అభివృద్ధి చేసివుంటే ఆదర్శించాలని సర్పంచ్ రాయచోటి ఇబ్రహీంఖాన్ అన్నారు ఆయన రొంపిచెర్ల గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మేజర్ గ్రామపంచాయతీ రొంపిచెర్లలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకా రంతో ఎప్పుడూ ఎరగని అభివృద్ధి ఈ నాలుగు సంవత్సరాలలో జరిగిందన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ఆర్సిపిని ఆదరించాలని కోరారు. 568 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రెడ్డీశ్వర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు హరినాద్ రెడ్డి, వైస్ ఎంపీపీలు, విజయ శేఖర్ బాబు, నూలు రెడ్డప్ప ,ఎంపీడీవో రాజేంద్ర, తహశీల్దార్ అమరనాథ్, ఎంపీటీసీలు సిరజున్నిసా, రహీమాభి, వైఎస్సార్సీపీ నాయకులుకరీముల్లా,చిన్ననాగరాజ,లక్ష్మయ్య, నారాయణరెడ్డి, కార్యదర్శులు నాగరాజ,రవిచంద్ర పాల్గొన్నారు.

సంతృప్తికర సేవలతోనే సంస్థ మనుగడ

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు

విశాలాంధ్ర -గూడూరు: వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందిస్తేనే సంస్థ మనుగడ సాధ్యపడు తుందనిఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు వెల్లడించారు. శుక్రవారం గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో గూడూరు డివిజన్ విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సబ్ డివిజన్ పరిధిలోని అభివృద్ధికి సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్ కె. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ, ఇంటర్నల్ ఆడిట్ కెఆర్ఎస్. ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ షేక్.ఇస్మాయిల్, శ్రీధర్, రాఘవేంద్రం, బెనర్జీ, మధు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అకౌంట్స్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

రి సర్వేపై ఆర్డీవో తనిఖీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రంలోని శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశం మేరకు ఆర్డీవో కేఎస్ రామారావు రిసర్వే సచివాలయం ఉంటున్న సర్వే మండల సర్వేర్లు పూర్తిగా చేశారా లేదా అని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతుకి న్యాయం చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా రైతులకి ఎటువంటి భూములు మార్పులు లేక వారికి ఉన్న పట్టా మేరకు వారు అనుభవం ఉన్నవారికి వారికే చెందే విధంగా వేరే ఏ ఒక్కరు మాది నీది అని చెప్పకుండా అన్ని విధాలుగా రైతులకు భూ హక్కు దారులుగా పూర్తిగా వారికే వర్తిస్థాయిన్నారు.నారాయణవనంలో 16 గ్రామాల్లో సర్వే వేగవంతంగా జరపాలని మండల తాసిల్దార్ ప్రేమీలకు మండల సర్వేల గ్రామ సచివాలయం సర్వేర్లు త్వరగా చేయాలని ఆయన ఆదేశం దారి చేశారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో రి సర్వే చేసి రికార్డెడ్‌గా నమో దుచేసి క్షుణ్ణంగా నివేదిక ఇవ్వాలని ఆయన సూచనలు ఇచ్చారు పెండింగ్లో ఉన్న రి సర్వే అన్ని విధాలు గా సర్వే నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కి నివేదిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం తాసిల్దార్ ప్రమీల మండల సర్వేర్లు సచివాలయం సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన కత్తెరపల్లి, డీఎం.పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెరపల్లి,డీఎంపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి సౌమ్య,జశ్వంత్,మోహిత్‌లు ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయా పాఠశాల హెచ్ఎంలు హేమారెడ్డి, కేశవులు తెలిపారు. శుక్రవారం ట్రిబుల్ ఐటీకీ ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎంలతో పాటు పాఠ శాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా డీసీఈబీ కార్యదర్శి హేమారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన సాయిసౌమ్య(కత్తెరపల్లి), అశ్వంత్ (కత్తెరపల్లి) మోహిత్ (డీఎంపురం) ట్రిబుల్ఐటిక్ పరీక్షల రాసి మెరిట్ సాధించడంతో ఆ కళాశాలలో సీటు దక్కించుకున్నారని పేర్కొ న్నారు. విద్యార్థులు ట్రిబుల్ ఐటీకీ ఎంపికైన సాయిసౌమ్య, అశ్వంత, మోహిత్ను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నివేదికపై అఖిలపక్ష సమావేశం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు శుక్రవారం నాడు మండల రాజకీయ పార్టీల (అఖిలపక్ష)సమావేశం స్థానిక తాసిల్దార్ గౌరీ శంకర్రావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్ర మంలో మండలంలోని అన్ని పార్టీలునాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారుసమావేశానికి విచ్చేసిన ముఖ్యఅతిథిగాఎం శ్రీనివాసులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఓటర్ల జాబితా ఓటర్ల పెంపు సర్దుబాటు మరియు తొలగింపు విషయములలో మండల రాజకీయ అన్ని పార్టీలు సహకరించాలని పేర్కొన్నారు.సిపిఐ పార్టీ నుండి నియో జకవర్గ కార్యదర్శి చినరాజ్ తరుణ్ కుమార్ పాల్గొన్నారు. బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షులు పురు షోత్తం ఆనంద్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి యుగంధర్ రెడ్డి సురేష్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు వైసిపి మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును జయప్రదంచేయాలి

చేతివృత్తిదారులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - గూడూరు : అనంతపురంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని చేతివృత్తిదారుల సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి డీ. రామచంద్రయ్య పిలుపునిచ్చారు. గూడూరులోని సీపీఐ కార్యాలయం ఎదుట శుక్రవారం రజకవృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలుచేతివృత్తిదారులను ఆదుకోవడంలో తీవ్రంగా విఫలమయ్యాయన్నారు. వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క కార్పొరేషన్‌కు కూడా నిధులు విడుదల చేయక నిర్వీర్య మైపోతున్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి 56 కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే 50 ఏళ్లు నిండిన ప్రతి చేతివృత్తి దారునికి ఐదువేల రూపాయల పింఛన్ పంపిణీ చేయాలన్నారు. పట్టణాలలో, పల్లెల్లోనూ రజకులకు ఐదు సెంట్ల భూమిని ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. దీంతో పాటు ధోబీ ఘాట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత విద్యుత్తు అందించి ఆదుకోవాలని కోరారు. చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన ప్రభుత్వ విధానాలతో చేతివృత్తులు కనుమరుగైపోతున్నాయన్నారు. చేతివృత్తిదారులు ఉపాధి పనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఏపీ రజక సమాఖ్య ప్రథమ రాష్ట్ర సదస్సుకు తిరుపతి జిల్లా నుండి రజకులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జీ. రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, నెల్లూరు జిల్లా చేతివృత్తిదారుల సంఘం కార్యదర్శి చైతన్య, రమేష్, టీ. సుబ్బారావు, రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని మాగాండ్లపల్లి మంగళం పంచాయతీ పరిధిలో ఎంపీడీ వో నారాయణ జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి జాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొని రావడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరికీ సంబంధిత అధికారుల ద్వారా అప్పటికప్పుడే ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఏ గ్రామంలో వెళ్లిన దాదాపు 200 నుండి 300 ధ్రువీకర ణపత్రాలు జారీ చేస్తూ లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతున్నది అన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం కులమతాలు పార్టీలు కు అతీతంగా సంక్షేమం అభివృద్ధి రెండు అందిస్తున్నారని తెలి యజేశారు ఏ గ్రామంలో వెళ్లిన ప్రతి ఇంటికి ఈ ఐదేళ్ల కాలంలో దాదాపు మూడు నుండి నాలుగు లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరడం జరిగిందన్నారు ప్రజలంతా రాబోయే 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ని గెలిపించి మరింత సంక్షేమం అందుకోవాలని కోరుతున్నామన్నారు మరి ముఖ్యంగా మన నియోజకవర్గ పరిధిలో ప్రజలుకు కావలసినవి ఇంటింటా తెలుసుకొని రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు సమకూర్చి అన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి నాయకులు రాజశేఖర్ రెడ్డి కొత్తపల్లి చెంగారెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించండి: తాసిల్దార్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రెవెన్యూ అధికారులు చేపడుతున్న భూ రీసర్వేలను మండలంలోని రైతులు సహకరించాలని తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో సర్వేలతో వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ కృష్ణమ్మ సర్వేయర్ హేమంత్ కుమార్,వి ఆర్ ఓ లు శ్రీనివాసులు, ప్రసాద్, జ్యోతి, విజయభాస్కరరెడ్డి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోని (కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం) సంబందించి అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకురాలు ఉద్యోగులు భర్తీ చేయుట కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపివొ పద్మసునంద తెలిపారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో సిడిపివో మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ సహాయకురాలు నియామకం చేయట్టడానికి నిబంధనలను ఇందు వెంట జత పరుస్తూ 22-07-2023 చివరి తేదీ సాయంత్రం 5 గంటాలలోపు దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయం కార్వేటినగరం లో అందజేయాలన్నారు. 1 వెదురుకుప్పం కురివికుప్పం మెయిన్ అంగన్వాడీ -50 (ఇ.డబ్ల్యూ.ఎస్) 2. వెదురుకుప్పం జక్కాదోనా మెయిన్ అంగన్వాడీ -50, వెదురుకుప్పం కానికపురం మెయిన్ అంగన్వాడీ - 53, శ్రీరంగరాజపురం దాసరిగుంట మినీ అంగన్వాడీ ఎస్.టి కాలనీ -58, వెదురుకుప్పం తంగేలమిట్ట మినీ అంగన్వాడీ -53, కార్వేటినగరం రౌతువాని గుంట మిని అంగన్వాడీ ఎస్సి -52,శ్రీరంగరాజపురం పచ్చాను చేను మిట్ట మిని అంగన్వాడీ -53, శ్రీరంగరాజపురం కాపుకండిగా అంగన్వాడీ హెల్పర్ -40,కార్వేటినగరం జగన్నాథ పురం అంగన్వాడీ హెల్పర్ -42(ఎస్.డబ్ల్యూ.ఎస్) లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు ఐసిడిఎస్ కార్యాలయని సంప్రదించలన్నారు.

ఆర్టీసీ డిపోలో నూతన బోరు ఏర్పాటుకు భూమిపూజ

విశాలాంధ్ర - పుంగనూరు:పట్టణ పరిధిలో ఉన్న ఆర్టీసీ డిపోలో నూతన బోరు వేయుటకు డిపో మేనేజర్ సుధాకరయ్యా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఏర్పట్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అభివృద్ధి కమిటీ చైర్మన్ జయరాం రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూ షణం మాజీ మార్కెట్ చైర్మన్ నాగరాజు రెడ్డి వైసీపీ యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి పాల్గొని భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆర్టీసీ అభివృద్ధి కమిటీ చైర్మన్ జయరాం రెడ్డి మాట్లాడుతూ డిపో ప్రాంతంలో నీటి ఎద్దడి అధికంగా ఉండడంతో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగిందన్నారు వెంటనే నూతన బోరు ఏర్పాటుకు మంత్రివర్యులు అనుమతులు ఇవ్వడంతో సమంతా అధికారుల ద్వారా నీటి ఎద్దడి నివారణ కొరకు ఈ నూతన బోరుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు డిపో పరిధిలో ఏ అవసరం ఉన్న చెప్పిన వెంటనే మంత్రివర్యులు స్పందించి అప్పటికప్పుడు అనుమతులు ఇవ్వడం వలన ఆర్టీసీ డిపో దినదిన అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు శక్తి వంచన లేకుండా డిపో అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు ఉద్యోగులు సైతం డిపో అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కృష్ణ సంధ్య కరీముల్లా గౌరీ శంకర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - కార్వేటినగరం :పేదలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసమే జగనన్న సురక్ష కార్య క్రమం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తుసుకొని రావడం జరిగిందని ఎంపీడీవో మోహన్ మురళి అన్నారు. శుక్రవారం సర్పంచ్ ధనంజయ వర్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్ర మం నిర్వహించరు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం ధ్రువీకరణ పత్రాలు అందిచడం మే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిం దన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటిని సర్వే చేసి వారికి కావాలిసిన లబ్దిని చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి లక్ష్మీపతి,జెసిఎస్ మండల కన్వీనర్ పి. పురందర్, ఎవొ హేమలత, ఇవొ మణి, ఎంపిటిసి వెంకటేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన మహిళా సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర - పలమనేరు : జాతీయ మానవ హక్కులు మరియు నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నూతన మహిళా సంఘం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, పార్థసారథి తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో ఉన్న జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు సుబ్బమ్మ అధ్యక్షతన మహిళా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షు రాలుగా రత్నమ్మ, మహిళా అధ్యక్షురాలుగా సుబ్బమ్మ, కార్యదర్శి మునెమ్మ, కోశాధికారి సరస్వతి, ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణ, సహాయ కార్యదర్శి,శ్యామల, కమిటీ సభ్యులుగా భూలక్ష్మి శారద,హేమలత, భూదేవిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు సుబ్బమ్మ, మునెమ్మ, సరస్వతి మాట్లాడుతూ... జాతీయ మానవ హక్కులు సంస్థ ద్వారా ఎంపికైన మేము ఎటువంటి పారితోషకాలకు ఆశించకుండా నిస్వార్థముతో సమాజ సేవతో పాటు మహిళా సమస్యల పైన పోరాటం చేసి ప్రజల హృదయాల్లో మంచి నమ్మకాన్ని పెట్టికుంటామని కులాలు మతాలు రాజకీయాలకు కచ్చితంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శారద, సులోచన, భాగ్య లక్ష్మి, అమ్ములు, రెడ్డమ్మ, మంగమ్మ, కృష్ణమ్మ, రామస్వామి, పాండురంగాచారి, బాలచంద్ర, సుబ్రహ్మణ్యం,బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ ఫలితాల్లో సత్తా చాటిన విజయం విద్యార్థులు

విశాలాంధ్ర -చిత్తూరు: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మార్చి నెల, 2023 లో నిర్వహించిన ఎంబీఏ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారని చిత్తూరులోని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తెలిపారు. 117 మంది విద్యార్థులలో 113 స్టూడెంట్స్ అన్ని సబ్జక్ట్స్ నందు ఉత్తీర్ణులు అవ్వగా వారిలో 92 డిస్టింక్షన్, మిగిలిన వారందరు ప్రథమ శ్రేణి లో పాస్ అయ్యారు అని వివరించారు .ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ మా విద్యార్థులు ఇటు అకాడమిక్ పరంగా మరియు మానేజ్మెంట్ ఈవెంట్స్ లలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయం విద్యాసంస్థల పేరు నిలబెడుతున్నారు అని తెలియచేసారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిలో ఎం వాణి (7.85), ఎస్ శక్తి ప్రియ (7.71), ఎం.ఏ.అయేషా సిద్దికా (7.66), రాయపాటి సాయి నిఖిత (7.65), డి.బి.నవీన్ (7.60) ఉత్తమ గ్రేడ్ పాయింట్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వి. మురళి కృష్ణ, ఎంబిఏ విభాగ అధిపతి శేషగిరిరావు, కవిత, జయంత్ అభినందించారు.

నేటి నుంచి మార్కెట్ యార్డుల్లో సోనా మసూ రీ బియ్యం విక్రయం:జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: బియ్యము ధరల నియంత్రణ లో భాగంగా జిల్లాలోని మార్కెట్ యార్డులు, చిత్తూరు లోని రైతు బజార్‌లో సోనా మసూరి బియ్యం విక్రియానికి ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరుగు తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ సమావేశపుమందిరంలో మార్కెటింగ్ శాఖ ఏడి పరమేశ్వరన్, డి ఎస్ ఓ శంకరన్,డి ఎం సివిల్ సప్లయిస్ మోహన్ మరియు బియ్యం విక్రయించే అసోసియేషన్ వారితో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. జిల్లాలో 70 నుండి 80 వరకు బియ్యం కౌంటర్లను తెరిపించి ఒక కిలో రూ.44.50లతో నాణ్యమైన సోనామసూరి బియ్యము అమ్మవలసిందిగా ఆదేశించి నారు. బియ్యం అమ్మకం కొరకు జిల్లాలో 10 మార్కెట్ యార్డులు, చిత్తూరు రైతు బజార్ల నందు ప్రతి మండల కేంద్రములలో కౌంటర్లను నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఐఐఐటికి సదుం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - సదుం : సదుంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు ఐఐఐటికి ఎన్నికైనట్లు పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు బి సుబ్రహ్మణ్యం తెలిపారు. వీరిలో ఇద్దరు మిష్బా, సి గౌతమ్ చరణ్ తేజలు ఒంగోలు క్యాంపస్‌కి సెలెక్ట్ అయ్యారు. మరో ఇద్దరు కే తోస్మియా, కే పూజిత లు ఇడుపులపాయకు సెలెక్ట్ అయ్యారు. వీరిని ప్రధానోపా ధ్యాయులు అభినందించారు.

ఎస్సీ,ఎస్టీ సమస్యల పరిష్కారంలో అధికారులు భాగస్వామ్యం కావాలి

- చిత్తూరు ఎంపీ రెడ్డప్ప

విశాలాంధ్ర -చిత్తూరు: ఎస్.సి, ఎస్.టిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంలో అధికారులు భాగస్వాములు కావాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు చిత్తూరు ఎస్పి రిషాంత్ రెడ్డి, డిఆర్ఓ ఎన్ రాజశేఖర్, జెడ్పి వైస్ ఛైర్మన్ రమ్య, ఏ ఎస్ పి శ్రీలక్ష్మి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు .ఈ సమావేశంలో ఎంపి మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి, ఎస్.టిల సమస్యల విషయంలో కలెక్టర్, ఎస్పిలు నిక్కచ్చిగా వ్యవహరించి పరిష్కారం చూపుతు న్నారని, ఇది చాలా సంతోషించ దగ్గ విషయం అన్నారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి, పరిష్కారంలో భాగంగా వెంటనే వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జిల్లా కలెక్టర్ ని ఎంపి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి ఏవైనా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా పరిష్కా రానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. డి వి ఎం సి సభ్యులుగా పని చేస్తున్న వారికి మొదటిసారిగా గుర్తింపు కార్డులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు కమిటీ సభ్యులు. అనంతరం ప్రస్తావిస్తూ చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద సుందరీకరణ పనులను బాగా చేయాలని, మండల స్థాయి, డివిజన్ స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి సిఫారసు చేయడం ద్వారా సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకు తుందని తెలిపారు ఈ సమావేశం లో జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, సిపిఓ ఉమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి నరసింహులు, చిత్తూరు, నగరి ఆర్డిఓ లు రేణుక, సుజన, చిత్తూరు నగరపాలక సంస్థ అరుణ, డిఎస్పి లు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, డివిఎంసి సభ్యులైన మాదిగల అభివృద్ధి సంక్షేమ సంఘం , చిత్తూరు బాబు, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ దేవరాజులు, సుబ్రమణ్య సేవ సమితి సెక్రెటరీ డేవిడ్, ఏపి అంబేద్కర్ యువజన సంఘం, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ వి. రాజ్ కుమార్, సి.ఎల్లప్ప మెంబర్, ఇతర సంబంధిత అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర కళాకారులశాఖ కన్వీనర్‌గా పల్లిపట్టుమహేష్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వెనుకబడిన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యం లో మరకాలకుప్పం నరేష్ అధ్యక్షతన చిత్తూరు జిల్లా యందు, నూతన రాష్ట్ర కళాకారులకు కన్వీనర్ గా పల్లి పట్టు మహేష్ కుమార్ కు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కళాకారులకు ఎల్లపుడూ అండగా, తోడుగా, సహాయం తో సహకరిస్తారని అన్నారు. రాష్ట్ర కళాకారులకు, బి సి ఎఫ్ ఆధ్వర్యంలో జానపద పాటలు, పిల్లగ్రోవు, జానప నృత్యం, జానపద రచనలు,కోలాటం, షోలో జానపదం మరియు చెక్కల బజన వంటి ప్రదర్శలకు, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు యూజన విభాగం అధ్యక్షుడు వినోద్, జిల్లా కార్యదర్శి జయారాజ్ మహిళ నాయకురాలు కళావతి , నాయకులు చంద్రమౌళి యువజన నాయకులు అనిల్, మండల యువజన నాయకులు రామరజ్,కృష్ణయ్య, ప్రసన్న కుమార్, ప్రశాంత్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసిన స్థానిక నాయకులు

విశాలాంధ్ర - పలమనేరు : విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పు రందరేశ్వరి గారిని పలమనేరు నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ నాయుడు, జిల్లా కిసాన్ మార్చా ఉపాధ్యక్షులు దేరంగుల సుబ్రహ్మణ్యన్, లోకేష్,గాలి ప్రవీణ్, కుమార్ నాయుడు, బాలకుమార్, రామచంద్ర, తులసి కుమార్, మొదలగువారు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్ష్యాలు సాధించని సిబ్బందిపై చర్యలు : పిడి గంగాభవాని

విశాలాంధ్ర - సదుం : ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఈ నెలాఖరులోగా కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవని తీసుకొంటామని పిడి గంగాభవాని హెచ్చరించారు. శుక్రవారం సదుం సిఎల్ఆర్సి భవనంలో జరిగిన క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. క్లస్టర్ పరిధిలోని సదుం, సోమల, పులిచర్ల, రొంపిచర్ల, పూతలపట్టు, ఐరాల మండలాలకు చెందిన ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. స్థాయిలో వెనుకబడిన పూతలపట్టు సిబ్బందిని పద్ధతి మార్చుకో కపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నెలాఖరులోగా పండ్లతోటల పెంపకంనకు సంబంధించి ప్లాంటేషన్ పూర్తి కావాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వేతనదారులకు, దివ్యాం గులకు వంద రోజులు పని కల్పించాలని కోరారు. ఆగస్టు మొదటి వారంలో మళ్లీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, జూలై నెలాఖరులోగా లక్ష్యాలను సాధించని సిబ్బందిని సస్పెన్షన్ చేయనున్నట్లు తెలిపారు. మొదట బూరగమంద ఆర్చి నుంచి గ్రామం వరకు ఏర్పాటు చేసిన అవిన్యూ ప్లాంటేషన్ పనులను పిడి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాసులు, ఏపీవో శివశంకర్ తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటలు పెంపకంతో రైతులకు ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పండ్ల తోటల పెంపకంతో రైతులకు ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని డ్వామా పిడి గంగాభవాని అన్నారు. పులిచెర్ల మండలం బోడి రెడ్డిగారిపల్లె ,వెంకట దాసరి పల్లె పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన మొక్కల పెంపకం పనులను శుక్రవారం డ్వామా పిడి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా డ్వామా పిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో మొక్కల పెంపకానికి రైతులకు 3 సంవత్సరాల నిధులు మంజూరు చేస్తున్నారని, తద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. నీటి నిల్వపనులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. రైతులు మొక్కల సంరక్షణను సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. ఉపాధిలో కూలీలందరికీ పనులు, కల్పిస్తున్నామని పనుల కల్పనలో సిబ్బంది మరింత సహకరించాలని అన్నారు. అనంతరం కూలీలతో మాట్లాడి పనుల కల్పన, గిట్టుబాటు కూలి అడిగి తెలుసుకున్నారు. పిడి వెంట సర్పంచులు నాగమ్మ, లక్ష్మి, ఏపిడి శ్రీనివాసులు, ఏపీవో షౌకత్ ఆలీ, జెఈ కృష్ణ, టి. ఏ మహేంద్ర, మోహన్ బాబు,ఎఫ్ఏలు లత ,దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాందిని బండ్లు కట్టువారికి పోలీసుల సూచనలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నెల్లిమందలో 16.07.2023వ తేదీ ఆదివారం జరుగు పాలేట మ్మ జాతర సందర్భంగా సోమల మండలంలో ఎవరైనా చాందిని బండ్లు కట్టువారు వాటి యొక్క ఎత్తు తగ్గించి విద్యుత్ వైర్లకు ఆటంకం కలగకుండా చూడాలి, ట్రాక్టర్ డ్రైవరు లైసెన్సు మరియు ట్రాక్టర్ యొక్క ఒరిజినల్ రికార్డ్స్ ఉండాలి, డ్రైవర్ ట్రాక్టర్ నడుపు సమయంలో మద్యం సేవించి ఉండరాదు, చాందిని బండ్లు కట్టువారు సోమల పోలీస్ స్టేషన్ నందు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి, చాందిని బండ్ల వద్ద అశ్లీల నృత్య ప్రదర్శనలు చేయరాదు, చాందిని బండ్లు కట్టువారు ఉదయం గుడి వద్దకు బండ్లతో పాటు చేరుకొని దర్శనం సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరియు దగ్గరుండి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసి వారి ట్రాక్టర్లను అక్కడ నుండి తీసుకొని వెళ్లవలసిందిగా సోమల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మారుతి తెలిపారు.

కుంభార్లపల్లిలో జగనన్న సురక్ష వందశాతం విజయవంతం: జడ్పి చైర్మన్

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివిధ కార్యాలయాల నుండి కావాల్సిన సర్టిఫికెట్లను ప్రజల వద్దకే తెచ్చి చేర్చే మహోన్నత పథకమే జగనన్న సురక్ష పథకమని జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు తెలిపారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఎవ్వరూ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా వాలంటరీలు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం దరఖా స్తులు పూర్తి చేసుకొని కార్యాలయాలకు వెళ్లి వాటిని పూర్తి చేసి సర్టిఫికెట్లు లబ్ధిదారులకు చేరుస్తారన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కుంభార్లపల్లి పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్టిఫికెట్లు అందజేత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఎంపీపీ యువరాజ్, సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ మురుగేష్, లతో కలసి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు. పంచాయతీ పరిధిలో వివిధ రకాల సర్టిఫికెట్లు కోసం 147 మంది దరఖాస్తులు చేసుకుంటే 147 మందికీ వందశాతం సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావడానికి పని చేస్తున్న వాలంటరీలు, సచివాలయ సిబ్బందిని అభినందించారు.

పవన్ కళ్యాణ్‌ను ప్రజలే రాళ్లతో కొడతారు: ఎంపీ

విశాలాంధ్ర- చిత్తూరు: పవన్ కళ్యాణ్ ను ప్రజలే రాళ్లతో కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప చెప్పారు. శుక్రవారం ఆయన చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ, వాలింటరిల పై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరాదని ,రాష్ట్ర ప్రజలు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. వాలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నారని, అలాంటి వారి పట్ల పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. మహిళలల గురించి ఇష్టానుసారంగా కామెంట్ చేస్తున్నాడంటే పవన్ కళ్యాణ్ ఒక అవివేకుడని అర్థమవుతున్నారు.కుప్పం నియోజకవర్గం ప్రజలందరూ వైఎస్ఆర్సిపి వైపే ఉన్నారని,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో వచ్చే ఎన్నికల్లో కుప్పం నుంచి వైసీపీ నేత భరత్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గిరిజన పిల్లలు ణాన్యమైన విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలి

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు

విశాలాంధ్ర - రామకుప్పం : గిరిజన తండాల్లో నివసిస్తున్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను అందించేం దుకు కృషి చేసి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు శుక్రవారం మండల పర్యటనకు విచ్చేసిన ఆయన వీర్ణమల పెద్ద తాండా గ్రామాల లో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలువురు అర్జీలు సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుప్పం అర్ డి ఒ శివయ్య జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి మూర్తి మరియు మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ ఎంపీటీసీ రవి నాయక్ తహసీల్దార్ మురళి మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వివిధ శాఖల అధికారులు మరియు వైసీపీ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ఇరికిపెంట పంచాయతీ సచివాలయం ను మండల అభివృద్ధి అధికారి నాగరాజు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన సిబ్బంది హాజరు పట్టిక తనిఖీ చేశారు. అలాగే సిబ్బంది కి యూనిఫార్మ్ సమయపాలన పాటించాలని తెలిపారు. స్పందన ద్వారా వచ్చిన దరఖాస్తు లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. రెడ్డెప్ప, కార్యదర్శి దివ్యభారతి వాలంటీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సింహ గర్జన పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో రాజకీయ మార్పే లక్ష్యంగా బడుగు బల హీన వర్గాల నేత రాష్ట్ర యువ నాయకులు వ్యాపారవేత్త బి.రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడు రాజకీయ పార్టీ ప్రకటన నేపథ్యంలో ఈనెల 23న విజయవాడ నడిబొడ్డున ప్రజా సింహ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తూ ఉండడంతో శుక్రవారం రోజున చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి వచ్చిన ఆర్సివై టీం సభ్యులు పట్టణంలోని సునంద నిలయం నందు ప్రజా సింహ గర్జన పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది అనంతరం బి.రామచంద్రయాదవ్‌తో ప్రజా సింహ గర్జన విజయవంతం పై సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకులు బి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ యువ శకం పూరించడం కోసం బడుగు బలహీన వర్గాల కు రాజకీయ అవకాశం కల్పించడం కోసం దోపిడి పార్టీలను కుటుంబ పార్టీలను వారసత్వ పార్టీలను తరిమికొట్టే విధంగా ఈనెల 23న ప్రజా సింహ గర్జన బహిరంగ సభ నిర్వహి ంచడం జరుగుతుందని ఈ సభలో రాజకీయ ప్రకటన చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ప్రజలంతా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది పార్టీ విధివిధానాలు ఈ సభ ద్వారా సందేశం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలన ను తరిమి కొట్టాలంటే ప్రతి ఒక్కరూ అడుగులో అడుగు వేస్తూ నవ సమాజ స్థాపనకు ముందుకు కదలాలని కోరారు రాబోయే 2024 ఎన్నికల్లో మరల పొరపాటున వైయస్సార్ పార్టీకి అధికారం ఇస్తే మన రాష్ట్ర భవిష్యత్తును మర్చిపోవాల్సి ఉంటుందని తెలియజేశారు నూతన రాజకీయ పార్టీ ద్వారా యువకులకు బడుగు బలహీన వర్గాల వరకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్న ప్రజలకు నీరు నిధులు అందాలన్నా యువకులకు ఉద్యోగాలు పొందాలన్నా నూతన రాజకీయ పార్టీ పక్షాన నిలబడాలని కోరారు నూతన పార్టీలో నా రాజకీయ ప్రస్థానం పుంగనూరు నుండి మొదలు కావడం జరుగుతుందన్నారు పుంగనూరులో రామచంద్ర యాదవ్ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మధ్య కోటి ఉంటుందని తెలియజేస్తున్నానన్నారు మూడో వ్యక్తి పోటీ చేసే అవకాశం లేదన్నారు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి ప్రజాస్వా గర్జన పోస్టర్లు ఆవిష్కరించిన ఆర్సివై టీం సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి నగేష్ నరసింహారెడ్డి సాంబమూర్తి రమేష్ హరి యాదవ్ సురేంద్ర యాదవ్ సుబ్రహ్మణ్యం ఆనంద్ ఉత్తన్న శేఖర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ ఆత్మహత్యకు అధికారుల వేధింపులే కారణమా..?

విశాలాంధ్ర - కుప్పం : ఎం.ఆర్.ఓ కార్యాలయంలోనే వీఆర్ఏ గోవిందప్ప ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేలాడుతుండటం చూసి ఎం.ఆర్.ఓ కార్యాలయ సిబ్బంది ఒక్కసారిగా షాక్ కు గురైన ఘటన గుడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం కార్యాలయంకు వచ్చిన సిబ్బంది కార్యాలయం ఎంత సమయం అయినా తలుపులు తెరువ లేదు అని, కార్యాలయం తలుపులకు లోపల గడి పెట్టడంతో అనుమానం వచ్చి తలుపులు ఎన్నిసార్లు తట్టి శబ్ధం చేసినా ఎంతకు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది కిటికీ ద్వారా లోపల ఘటనా సన్నివేశం చూసి ఒక్క సరిగా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే గుడుపల్లె పోలీసులకు సమాచారం అందిం చడంతో హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తలు పులు బద్దలు కొట్టి ఫ్యాన్ కు వేలాడుతూ ఉన్న గోవిందప్ప మృత దేహ ంను పోస్టు మార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీకాంత్‌తెలిపారు. గుడుపల్లి మండలం ఓ.ఎన్ కొత్తూరు గ్రామ పంచాయతీ పెద్దకోటమాకుల పల్లి గ్రామానికి చెందిన వి. గోవిందప్ప (72) అదే గ్రామ పంచాయితీ వి.ఆర్.ఏ గా విధులు నిర్వహిస్తున్నారు. విధులలో భాగంగా గురువారం రాత్రి ఎం.ఆర్.ఓ కార్యాలయంలో మృతుడు వి. గోవిందప్ప తో పాటు బోయనపల్లి గ్రామానికి చెందిన మరో వి.ఆర్.ఏ గోవిందప్ప ఇద్దరు విధులు నిర్వహించారు,

శుక్రవా రం ఉదయం 6 గం. లకు బోయనపల్లికి చెందిన వి.ఆర్.ఏ గోవిం దప్ప ఇంటికి వెళ్లిపోయారని, తరువాత మృతుడు వి. గోవిందప్ప తహశీల్దార్ కార్యాలయంలోనే ఉన్నారని బోయనపల్లి కి చెందిన వి.ఆర్.ఏగోవిందప్ప తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యులతో కలిసి వుండటం లేదని ఒంటరి తనం వల్ల మనస్థాపానికి గురై ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎం.ఆర్.ఓ కార్యాలయ సిబ్బంది చెబుతున్న ప్పటికీ వీఆర్ఏ గోవిందప్ప ఆత్మహత్యకు కారణం అధికారుల వేధింపులే కారణమైఉండొచ్చని, ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపితే గాని నిజా నిజాలు బట్టబయలు అయ్యేందుకు ఆస్కారం లేదని,ఎం. ఆర్.ఓకార్యాలయంలోనే వీఆర్ఏ ఆత్మహత్య చేసుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది అని ప్రజలు అంటున్నారు.

శ్రీ పద్మావతి అతిథి గృహంలో గవర్నర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కృతి యూనివర్శిటీలో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కృతి సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటకు శుక్రవారం మధ్యాహ్నం 1.20 గంటలకు శ్రీ పద్మావతి అతిథి గృహం కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి టిటిడి ఈవో ధర్మారెడ్డి, జె ఈ ఓ వీరబ్రహ్మం, తిరుపతి ఆర్డిఓ కనకనర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 5.30 గంటలకు జాతీయ సాంస్కృత యూనివర్సిటీలో జరిగే సదస్సు ముగింపు కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్న కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత" పల్లిపట్టు నాగరాజు

విశాలాంధ్ర- సత్యవేదు: గుంటూరు దళిత సార్వత్రిక భారత్ యూని వర్సిటీ నుంచి సత్యవేదు మండలం రాజగోపాలపురం గ్రామానికి చెందిన కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకు న్నారు. గురువారం గుంటూరులో దళిత ఓపెన్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కృపాచారి, యూనివర్సిటీ చైర్ పర్సన్ డాక్టర్ స్వర్ణలత ఈ అవార్డును పల్లిపట్టు నాగరాజుకు ప్రధానం చేయడం జరిగింది. ప్రస్తుతం పల్లిపట్టు నాగరాజు వరదయ్యపాలెం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపా ధ్యాయులుగా పనిచేస్తున్నారు.గతంలో పల్లిపట్టు నాగరాజు రచించిన" యాలై పూడ్సింది "అనే సాహిత్యానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని ప్రధానం చేసింది.ఈ నేపథ్యంలో కేంద్ర సాహిత్య పురస్కారాన్ని అందుకున్న పల్లిపట్టు నాగరాజును శ్రీసిటీ బిజినెస్ సెంటర్లో శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి పలువురు సాహిత్య వేత్తలు,మీడియా బృందాల మధ్య ఘనంగా సన్మానించడం జరిగింది.తెలుగు సాహిత్య రచనలో పల్లెపట్టు నాగరాజుకు సంపూర్ణ సహకారాలు అందిస్తామని శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి ఆ సందర్భంగా స్పష్టం చేయడం జరిగింది .కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును గతంలో ప్రసిద్ధ దళిత మేధావులు శ్రీ బొజ్జా తారకం,డా. కత్తి పద్మారావు,ఎండ్లూరి సుధాకర్ వంటి ప్రసిద్ధులై వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతి యూనివర్సిటీబహుజనసాహిత్యంలోచేస్తున్నకృషికిసహకరించారు. ఈక్రమంలో బహుజన సాహిత్యం,మాండలిక సాహిత్యంలో పల్లిపట్టు నాగరాజు కృషికి ఈ అవార్డును అందించినట్టు నిర్వాహకులు చెప్పారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలం పెద్దఈటిపాకం పంచాయతీ రాచపాలెం గ్రామంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ (ప్రతిమ) సుశీల్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి(విజయలక్ష్మి)చంద్రశేఖర్ రెడ్డి భూమి పూజ చేశారు.గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మం జూరైన 8 లక్షల రూపాయల వ్యయంతో రాచపాలెం గ్రామంలో పలు చోట్ల సిమెంటు రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు.ఈ నేప థ్యంలో రాచపా లెంలో నాలుగు చోట్ల 180 మీటర్ల వరకు సిమెంటు రోడ్డును నిర్మిస్తు న్నట్టు ఈ సందర్భంగా జడ్పి టిసి (విజయలక్ష్మి) చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. త్వరితగతిన సిమెంట్ రోడ్డు నిర్మాణాలను పూర్తిచేయాలని గుత్తేదారులను కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపిటీసి (సెల్వి)రమణ, చిన్న ఈటిపాకం సర్పంచ్ గోవింద్ స్వామి,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవింద్ స్వామి, గ్రామ సచివాలయఇంజనీరింగ్ అసిస్టెంట్ అపర్ణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంబీఏ ఫలితాల్లో ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి : 2022-23 విద్యా సంవత్సరానికి శ్రీవెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంబీఏ కోర్సు 3వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక బంగారుపాళ్యంలోని ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని కళాశాల డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి తెలియజేసారు.వీరిలో లహరి, పల్లవి,విశ్వచందన్ రెడ్డి,మౌలిష్ రెడ్డిలు ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి,ప్రిన్సిపాల్ వై. సతీష్ కుమార్ మరియు అధ్యాపకులు అభినందించారు.

ఆంధ్రా క్రీడల నిర్వహణకు
ప్రణాళిక సిద్ధం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సెప్టెంబర్ కల్లా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, జగనన్న సురక్ష లో ప్రతి కుటుంబం కవర్ చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్‌రెడ్డి , వివిధ శాఖల కార్యద ర్శులు వర్చువల్ విధానంలో పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా తిరుపతి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లాకలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి , జేసి డి కె బాలాజీ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు సచివాలయాలు జిల్లాలో 487 మంజూరు కాగా 225 పూర్తిచేసుకున్నామని అలాగే రైతు భరోసా కేంద్రాలు 431గానూ 183, విలేజ్ హెల్త్ క్లినిక్స్ 385 గానూ 83 పూర్తి చేసుకున్నామని మిగిలిన వాటిపై దృష్టి పెట్టాలని నిర్దేశించిన సమ యం సెప్టెంబర్‌కు పూర్తిచేసి సంబంధిత శాఖలకు అప్పగిం చాలని జిల్లా పంచాయతీ ఇంజనీర్ శంకర నారాయణకు సూచిం చారు .జగనన్న సురక్షలో ప్రతి కుటుంబం కవర్ చేయాలి, జిల్లాలో 691 సచివాలయాల పరిధిలో 517 సర్వే పూర్తి చేసి 4,03,879 గృహాలు కవర్ చేసాము, 347 సచవాలయాల పరిధిలో క్యాంపు లు నిర్వహించి ఒక లక్ష 87 వేలకు పైగా కుటుంబాలకు అవసరమైన ధృవ పత్రాలు అందిం చామన్నారు. డి ఎల్ డి ఓ సుశీల దేవి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి కుటుంబం కవర్ చేయాలి అన్నారు. స్పందన వినతులు పరిష్కరిం చినవి ఓపెన్ కారాదు, అర్థవంతంగా పరిష్కారం చూపాలని అన్నారు. సిడి,ఎన్‌సిడి సర్వేలో గుర్తించిన జబ్బులకు వైద్య చికిత్సలు అం దించాలి, అక్టోబర్ నాటికి సర్వే పూర్తిచేయాలని సూచించారు. సర్వే కు సంబంధించి డాటా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ డాక్టర్ల వద్ద అందుబాటులో వుండి చికిత్స లు, సలహాలు అందించాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు పౌష్టిక ఆహార లోపం లేకుండా గర్భిణీలు, చిన్న పిల్లలు, స్కూల్ పిల్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి అన్నారు. బాల్య వివాహాలు జరగ కుండా అవగాహన కల్పించాలి జరిగితే వచ్చే అనర్థాలు జీవితకాల ఆరోగ్యసమస్యలు తెలియజేయాలి అన్నారు. నాడు నేడు మనబడి పనుల పురోగతి సాధించాలని, అడిషనల్ క్లాస్‌రూంలు త్వరగా పూర్తి చేయాలని, పాఠశాలల్లో బడిమానేసిన పిల్లల గుర్తింపు తిరిగి బడిలో చేర్పించడం చూడాలి ఎట్టి పరిస్థితుల్లో బడిబయట వుండటానికి వీలు లేదు డిఈఓ దృష్టిపెట్టాలని అన్నారు.ఆడుదాం -ఆంధ్రా క్రీడల పోటీలు నిర్వహణ అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి 46 రోజుల పాటు జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధంచేయాలన్నారు. సచివాలయ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి లో క్రీడల పోటీలు బహుమతులు వుంటాయని పగడ్బందీగా నిర్వహించడానికి అధికారులు సమన్వయంతో విజయ వంతం చేయాలని అన్నారు. ఈ సమీక్షలో డి ఇ ఓ శేఖర్ , జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, సేట్విన్ సి ఇ ఓ మురళి కృష్ణ, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డి ఐ ఓశాంతకుమారి, డిపిఎం దివ్య, సర్వైలెన్స్ అధికారి కిరణ్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్‌లు కిరణ్, వికాస్, శ్రీనివాసులరెడ్డి, పిడి ఐసి డి ఎస్ జయలక్ష్మి, డి ఎల్ డి ఓ ఆదిశేష రెడ్డి, కోఆర్డనేటర్ జగదీష్ , పిడిడిఆర్‌డిఏ జ్యోతి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై ఇస్రో బృందానికి శ్రీసిటీ ఎండీ అభినందనలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : లాంచ్ వెహికల్ మార్క్-3 ద్వారా చంద్రయాన్-3 ని విజయవంతంగా భూకక్ష్యలోకి ప్రవేశపెట్టినందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్, సతీష్ థావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ రాజరాజన్ మరియు ఇతర శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. చంద్రయాన్-3 ఉద్దేశించిన చంద్ర కక్ష్యను సాధించడానికి అవస రమైన అంతరిక్ష విన్యాసాలను 'టీమ్ ఇస్రో' విజయవంతంగా నిర్వ హిస్తుందని, అలాగే చంద్రుని ఉపరితలంపై ల్యాండర్, రోవర్ సురక్షితంగా దిగి ప్రణాళికాబద్ధంగా తమ లక్ష్యాలను పూర్తి చేయగల వని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

జనసేన ఆధ్వర్యంలో బిరియానీ ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర- గూడూరు : గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డులో అల్ ఇస్లాం పవర్ టూల్స్ షాపు వద్ద శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా అల్ ఇస్లాం పవర్ టూల్స్ పేరుతో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఇప్పటి నుండి ఈ సేవా కార్యక్రమాన్ని జనసేన పార్టీ తరపున నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి శుక్రవారం 70 మంది వృద్ధులు, దివ్యాంగులు, గిరిదనులకు బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌ను వాలంటీర్లతో దిష్టిబొమ్మల దహనం, నిరసన కార్యక్రమాలను నిర్వహించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్. హసన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసు కొట్టివేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పోలీసు కస్టడీ నుంచి ముద్దాయి పారిపోయాడన్న కేసును కొట్టి వేసినట్లు న్యాయవాది విప్పరపల్లి సాయి రాం శుక్రవారం తెలిపారు. గత ఏడాది అక్టోబరు 31వ తేదీన తమ కస్టడీ నుంచి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన పందటి వెంకటేష్ అలియాస్ మట్టోడు అనే వ్యక్తి పారిపోయినట్లు శ్రీకాళ హస్తి 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈయన తరపున తాను... పోలీసుల తరపున అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదించారని సాయిరాం తెలిపారు. ఈ కేసులో సాక్ష్యాలు నిరూపణ కాకపోవడంతో అడిషినల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి జె.క్రిష్ణ ప్రియ కేసును కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చారని ఆయన తెలిపారు.

'మహాశక్తి'కి శ్రీకాళహస్తి తెలుగు మహిళలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'మహాశక్తి' సభకు శ్రీకాళహస్తికి చెందిన పలువురు తెలుగు మహిళలు హాజరయ్యారు. భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మహాశక్తి మహిళా ప్రచార సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ప్రోత్సహంతో... బొజ్జల బృందమ్మ ఆదేశాల మేరకు వీరు వెళ్లారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి పార్లమెంట్ మహిళఅధ్యక్షురాలు చక్రాల ఉష, పట్టణ అధ్యక్షురాలు సుమతి, నియోజకవర్గం మహి ళా అధ్యక్షురాలు కృష్ణవేణి, శ్రీలక్ష్మి, మాజీ కౌన్సిలర్ అనిత, ఊహ, జయశ్రీ, కుమారి, సరోజనమ్మ, మునిర జామ్మ,సునీమా, చంద్ర కళ,సుజాత,వరలక్ష్మితదితరులుహాజరయ్యారు.

ఇస్రో సంస్థకు విజేత పాఠశాల విద్యార్థులు సంఘీభావం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ విజేత పాఠశాల విద్యార్థులు చంద్రయాన్ 3 అక్షర రూపంలో కూర్చొని ఇస్రో సంస్థకు తన సంఘీభావాన్ని తెలియజేశారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో శ్రీహరికోట నుండి చంద్రయాన్ 3 ప్రయోగం సఫలమై ఆగస్టు 23వ తేదీ నాటికి చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకోవాలని ప్రపం చంలోనే భారతదేశం పరిశోధనా రంగంలో అత్యుత్తమ స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శ్రీరామ్ నగర్ కాలనీలోని విజేత పాఠశాల విద్యార్థులు చంద్రయాన్ 3 అక్షర రూపంలో కూర్చొని ఇస్రో సంస్థకు తన సంఘీభావాన్ని తెలియజేశారు .ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడండి

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని పూడిరాయిదొరువు రెవిన్యూ లో గల సర్వేనెంబర్ 97,98 లలో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకోవడం జరిగిందని వాటిని గుర్తించి ఆక్రమణదారుల నుండి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోనీ ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని పూడిరాయిదోరువు ఉప సర్పంచ్ బూదనం వెంకటరత్నం ఆయన సతీమణి బూదనం కృష్ణమ్మ కలసి గ్రామ సచివాలయంలో వినతి పత్రం సమర్పించారు రెవెన్యూ దస్త్రాల ఆధారంగా అసల పట్టాదారులు ఎవరన్నది గుర్తిం చి ఆక్రమణదారుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూమినీ స్వాధీన పరచుకోవాలని తాసిల్దార్‌కు సోమవారం స్పందనలో వారు తెలపనున్నట్లు వారు తెలిపారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



రోడ్ల పరిస్థితిని పట్టించుకోక పోవటం దురదృష్టకరం

-పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: గ్రామీణ రోడ్ల ను శాసనసభ్యులు చెవిరెడ్డి పట్టించుకోక పోవటం దురదృష్టకరమని 2024 లో తెదేపా అధికారంలోకి రావడం తథ్యమని అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి చేస్తామని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్ల మెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి తెలిపారు. 2018 అభివృద్ధిలో భాగంగా 'చెవిరెడ్డి'కి దీనావస్థలో వున్న రోడ్లు కనిపించలేదా అని విమర్శించారు. 9 సంవత్సరాల కాలం ఎంఎల్ఏ ప్రస్తుతం నాలుగు సంవత్సరాలు అధికారి పార్టీ ఎంఎల్ఏగా వున్న ఆయనకు చంద్రగిరి రోడ్ల పరిస్థితి తెలియదా అన్నారు. శుక్రవారం చంద్రగిరి పాతపేటలో పులివర్తి సుధారెడ్డి ఇంటి ఇంటి ప్రచారాన్ని చేపట్టారు. మహిళలు సుధారెడ్డికి మంగళ హారతులుతో బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా రెడ్డివీధిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయలేదని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా 2018లో రోడ్డు పనులు స్థానిక టీడీపీ నేతలు చేపట్టారని సమయం లేక పోవడంతో పనులు పూర్తి చేయలేకపోయామని వివ రించారు. అయితే అధికారంలో ఉన్న చెవన్నకు చిన్న చిన్న పనులు కూడా కనిపించడం లేదని ఆరోపించారు. దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ప్రతి ఉన్న ప్రతి చిన్న పనులు సైతం పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. నియోజ కవర్గం లో ఏ పోలింగ్ బూత్‌లు చూసినా దొంగ ఓట్లు బారీగ చేరుస్తూ అధికార పార్టీ నాయకులు ప్రజాస్వా మ్యానికి తూట్లు పొడుస్తుండటం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఇలా కూడా ఎన్నికలు నిర్వహిస్తే దీనిని ఎలక్షన్ అంటారా అని ఎద్దేబావేస్తారు. పాలక పక్షం నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసిన రాబోయే ఎన్నికల్లో వైకాపా పార్టీని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని జోస్యం చెప్పారు. సుధా రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌస్ బాషా,సక్కూరు ధనంజయరెడ్డి, కాపువీధిసునీల్,ఎలప్పరెడ్డి, వినోద్‌కుమార్ రెడ్డి, మండలం లోక రాయల్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

కొట్టే సాయిప్రసాద్‌కు బొజ్జలసుధీర్‌రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేనపార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్‌ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పెళ్లిమండపం శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చిన జన సేన నేత కొట్టే సాయిప్రసాద్ పై 1వ పట్టణ సీఐ అంజూయాదవ్ చేయి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తమ పార్టీ నేతలతో కలసి కొట్టే సాయిప్రసాద్ ఇంటికి వెళ్లారు. ఆయన క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. సీఐ అంజూ యాదవ్ తీరును తప్పుబట్టారు. కొట్టే సాయిప్రసాద్ కు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈయన వెంట టీడీపీ నేతలు చెంచయ్యనాయుడు, కంఠా రమేష్, కాసరం రమేష్, ఢిల్లీ బాబు, జనసేన నేత చంద్రబాబు తదితరులు ఉన్నారు.

సొంత నిధులతో న్యూస్‌పేపర్ పంపిణీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తన సొంత నిధులతో నియోజక వర్గంలోని అన్ని మండ లాలకు సాక్షి పేపర్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నరిశింగాపురం గ్రామంలో చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి సొంత నిధులతో పంపిన సాక్షి పేపర్ ను స్థానిక వైకాపా నాయకులు ప్రజలకు అందించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలుసుకోవటానికే సాక్షి పేపర్ ను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు నరసంగాపురం వైకాపా నాయకులు తెలిపారు. నాయకులు అశ్విని ప్రవీణ్ కుమార్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించండి : సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని భూ సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం తహసిల్దార్ భార్గవికి వినతిపత్రం ద్వారా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి,మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, మాట్లాడుతూ వ్యవసాయ భూమికి పట్టాలు ఇవ్వాలన్నారు. వివిఎస్ పురం కాటూరు,కారణమిట్ట, గాజుల పెళ్లూరు,కొత్తపాలెం,ఎల్ఏకి భూములు తీసుకున్న ప్రభుత్వం కొన్ని భూములు పెండింగ్లో ఉన్నాయి,ప్రభుత్వ భూములు అనార్హు చేతుల్లో ఉన్నాయి ప్రజా సమస్యలను గుర్తించి పలు దాపాలుగా ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పేద ప్రజల మీద నిర్లక్ష్యం వహిస్తున్నారు, అధికారులు ఇప్పటికైనా ప్రజల పక్షాన దృష్టిసారించి మండ లంలో పేద ప్రజలకు న్యాయంకోసం కోనేరు రంగారావు సిఫారసు అమలు చేయాలన్నారు మండ లంలో అసైన్మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ప్రజలను రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో మండల నాయకులు శ్రీనివాసులు సిద్దయ్య రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో ఆదర్శం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: గిరిజన నవ సమాజ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల నందు స్వామి వివేకానంద సమగ్ర జీవిత చరిత్ర పార్ట్ వన్, పార్ట్ టు పుస్త కాలను సుమారు 200 మంది విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో ఆదర్శమని మార్గదర్శమని, హిందూ సనాతన ధర్మం యొక్క విశిష్టతను స్వామి వివేకానంద జీవిత చరిత్రలో చాలా ప్రతిష్టంగా చూడవచ్చునన్నారు. స్వామి వివేకానంద సందేశం ariseawakestopnottillreachthegold సందేశం భారతదేశ యువతకు ఎంతో అవసరమని, తద్వారా భారత యువత అత్యంత సుస్థిరమైన భారత నిర్మాణాన్ని చేయగలుగుతారని సభను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ఈ సభలో పాల్గొన్న ఎస్వీడీఏ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసుకొని జీవి తాన్ని అందమైన మలుపు తిప్పుకోవడంలో ప్రముఖ పాత్ర వహిస్తారని తెలియజేశారు. పేదవాడిగా పుట్టడం తప్పు కాదు పేదవాడిగా చనిపోవడం తప్పు అని వివేకానంద అన్నారు.దీనిని ప్రతి విద్యార్థి ఆలోచించి మంచి జీవితాన్ని మలుపు తిప్పుకోవాల న్నారు.ఈ సందర్భంగా గిరిజన నవ సమాజ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ చినిగిన చొక్కా అయిన తొడుక్కో గాని ఒక మంచి పుస్తకం కొనుక్కొని చదువుకొని ఆదర్శవంతం అవ్వాలని పేర్కొన్నారు.స్వామి వివేకానంద యువతకు ఎంతో ఆదర్శమని వారి యొక్క అడుగుజాడల్లో నడుస్తూ భారతదేశ అభివృద్ధి పదంలో ప్రతి యువత పాల్గొనాలని సూచించారు.తిరుమల తిరుపతి దేవస్థానం కళాశాలలో చదవడం పూర్వజన్మ సుకృతం అని అదొక మధురానుభూతి అని అన్నారు.

శ్రీసిటీ జపాన్ పరిశ్రమలచే ప్రభుత్వ హైస్కూళ్లకు స్మార్ట్ డిస్‌ప్లే బోర్డుల వితరణ



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన, అధునాతన విద్యను అందించే ప్రయత్నంలో, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ అసోసి యేషన్ (ఎస్‌జెసిఏ) శ్రీసిటీ పరిసరాల్లోని ఇరుగుళం, మాదనపాలెం జడ్పి హైస్కూళ్లకు ఒక్కో స్కూల్‌కు ఒకటి చొప్పున 2.4 లక్షల రూపాయల విలువైన రెండు అధునాతన స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులు వితరణ ఇచ్చింది. పాఠశాలల ఆవరణలో శుక్రవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ అసోసియేషన్ చైర్మన్ అకిరా మత్సుద ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులను లాంఛనంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర గతిలో పాఠ్యఅంశాల బోధనకు స్మార్ట్ బోర్డులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఉపాధ్యా యులు మరియు విద్యార్థులకు సూచించారు. జపనీస్ గ్రూప్ వితరణ పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. క్లిష్టమైన విద్యా అంశాల ను విద్యార్థులకు బోధించేందుకు ఈ స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్న హైస్కూ ళ్ల ప్రధానోపాధ్యాయులు, బోర్డుల వితరణ పట్ల శ్రీసిటీ మరియు ఎస్ జె సీ ఏ ప్రతినిధులకు కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కికువా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వైస్ ప్రెసి డెంట్ కొబాయాషి, పలువురు ఎస్ జె సీ ఏ ప్రతినిధులు, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ బృందం పాల్గొన్నారు.

మహాశక్తికి తరలివెళ్లిన తెలుగు మహిళలు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి పార్టీ కార్యాలయంలో ప్రారంభిస్తున్న మహాశక్తి కార్యక్రమానికి శుక్రవారం గూడూరు నియోజకవర్గ మహిళా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మహాశక్తి కార్యక్రమానికి బయల్దేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మం లో రాష్ట్ర కార్య దర్శి గుండాల లీలావతి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, కార్య దర్శి గుండాల భారతి, శ్రీపతి నరసమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ళ సుబ్బమ్మ, దాసరి శైలజ, మాజీ జెడ్పీటీసీ ప్రమీల, రూరల్ అధ్యక్షురాలు మల్లి. శ్యామల, చిల్లకూరు అధ్యక్షురాలు నెల్లటూరు సుప్రజ, వాకాడు మహిళా అధ్యక్షురాలు సునీత, నియోజకవర్గ సభ్యులు సరస్వతమ్మ, సుమతి, మాధవి, సుబ్బరత్నమ్మ, మౌనిక, రాధ, రమణమ్మ, తులసి, అజిత, మణెమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపులకు రుణాలు ఇవ్వాలి

వెలుగు ఆఫీస్ వద్ద అఖిలపక్ష నాయకుల ధర్నా

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : మూడు కోట్లు స్వాహా చేసిన వారిని ఇప్పుడు వరకు ఎందుకు అరెస్టు చేయలేదు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి డిమాండ్ చేశారు.సంబంధంలేని డ్రోక్రా మహిళలను పేరుతో స్వాహా చేసిన సొమ్మునుప్రభుత్వం జోక్యం చేసుకోని సోహ చేసిన ఏపీఎం జ్యోతి దగ్గర రికవరీ చేసి సంబంధం లేని డ్వాక్రా మహిళల పేరుతో ఉన్న లోన్ అప్పులు తీర్చాలని సిపిఐని యోజకవర్గ కార్యదర్శి చినరాజ్ డిమాండ్ చేశారు. , వరదయ్యపాలెం మండలంలోని వెలుగు సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాలన సక్రమంగా చెల్లించిన గ్రూపులకు వెంటనే రుణాలు ఇప్పిం చాలని వరదయ్యపాలెం వెలుగు ఆఫీస్ వద్ద ధర్నా ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ గత సంవత్సరంలో వరదయ్యపాలెం వెలుగు సంఘాల ఏపీవో జ్యోతి సీసీలు దేవి గురవయ్య యువరాజు ఆఫీసులోని సేఫర్ తది తరులు ఒక ముఠాగా ఏర్పడి మండలంలోని 24 వెలుగు డ్వాక్రా గ్రూపులలో ఉన్న సభ్యుల పేర్లతో అలాగే బోగస్ గ్రూపులు తయారు చేసి వివిధ బ్యాంకులలో సుమారు నాలుగు కోట్ల రూపాయలను బోగస్ రుణాలను గ్రూపులలోని సభ్యులకు తెలియకుండా తీసుకోవడం జరిగింది ఈ బోగస్ అక్రమ రుణా లపై డ్వాక్రా మహిళలు బ్యాంకులు వెలుగు ఆఫీసు కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పై అక్రమాలకు పాల్పడిన ఏపీవో జ్యోతి తో సహా అందరిపై వరదయ్యపాలెం పోలీస్టేషన్లో కేసు నమోదు చేశారే గాని అక్రమాలకు పాల్పడిన వారిని అరెస్ట్ చేయలేద నీ చిన్ని రాజు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఆందోళనకు ఆందోళనకు పూగ్రూపులకు వెలుగు, బ్యాంక్ పోలీసు అధికారులు రాబోయే కాలంలో మీరు రుణాలు తీసుకొని కట్టే విషయాలలో బ్యాంకు లావాదేవీలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రూపుల వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది అయితే రుణాలు పూర్తిగా చెల్లించి మళ్లీ రుణం పొందేందుకు వెలుగు ఆఫీసు సిసిల వద్దకు బ్యాంకు వద్దకు వెళితే మీ గ్రూపులపై బ్యాంకుల లో రుణాలు పెండింగ్లో ఉన్నాయని అవి పరిష్కారమైతే తప్ప మీకు రుణాలు రావని చెప్పడం ఎలాంటి అక్రమాలకు పాల్పడినటువంటి గ్రూపులకు రుణాలు ఇవ్వమని చెప్పడమనేది చాలా దుర్మార్గమైన విషయమని ఆయన అన్నారు.అక్రమాలకు పాల్పడినటువంటి వారిని అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారి వద్ద నుండి కోట్లాది రూపాయలను రికవరీ చేయకుండా ఏపీవో జ్యోతిని సిసిలను డ్వాక్రా సంఘం సభ్యులే వారిని పట్టి తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లు అప్పజెప్పిన వారి వద్ద నుండి డబ్బులు రికవరీ చేస్తున్నామని హెరాలీస్ అధికారులు చెప్పి నిందితులను వదిలేయడం ఇప్పుడు మాకు బ్యాంకు నుండి రుణాలు రాకుండా చేయడం చాలా అన్యాయమని మాకు న్యాయం గా రావా ల్సిన రుణాలు ఇవ్వకపోత వెలుగు ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని డ్వాక్రా మహిళలు హెచ్చరించారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డియుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడువెంకటరమణ,తెలుగుదేశం నాయకులు,నాగరాజు యాదవ్, సుదర్శనం రెడ్డి,సురేష్ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి,తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.